# కూటికి పేదవారైతే...

(మినీ కథ)

వై. ప్రభాకర్ రెడ్డి

రాజా నా పాత స్నేహితుడు. యిక్కడే ఉంటే అలా అయ్యేవాడు కాదు. నిన్న రాత్రి వచ్చాడు. అన్నీ రాచ మర్యాదలే చేసాను. ఆఖరు కోరికగా పిల్లను తెప్పించ మన్నాడు.

ఆలోచించి – "రూములో నీళ్ళు పోసే రామయ్య కూతురు వుంది పిలిపించేదా" అన్నాను.

"వస్తుందా" అన్నాడు.

"వచ్చి వుండింది ఒకసారి" అన్నాను.

మరుసటి రోజు ప్రొద్దున నీళ్ళు పోయడం అయిన తర్వాత రామయ్యను ప్రక్కకు పిలిచాను. వచ్చాడు.

అనుభవం కాబట్టి ధైర్యంగా, "రామయ్యా లక్ష్మిని రాత్రి రూముకు ..." అన్నాను.

ముఖం ముడుచుకొని జీరపోయిన గొంతుతో, "బాబూ! మేం కూటికి పేద వాళ్ళం కాని ..."

నేను మధ్యలో అందుకొని, "చూడు రామయ్యా! కూటికి పేదలైతే విధిగా అన్నిటికీ పేదవారు కావాలి. తప్పదు. నీకంటే నీ కూతురే జీవితాన్ని బాగా చూచింది. పోయి అడుగు" అన్నాను

రామయ్య గొణుక్కుంటూ బయటికి నడిచాడు.

రాత్రి పది గంటలకు లక్ష్మి వచ్చింది.

గడచిన సంవత్సర మంతటా జర్మను మహాకవి బెర్టోల్ట్ బ్రెహ్ట్ 80 వ జయంతిని ప్రపంచం నలుమూలలా అభ్యుదయవాదులు పలువిధాల జరిపారు.

మన దేశంలో కూడా ఇంగ్వా (అఖిల భారత ఇండో – జి. డి. ఆర్. మిత్రమండలి) జాతీయ సమితి చొరవపై, యీ కార్యక్రమాలు జరిగాయి. వివిధ రాష్ట్రాలలోని ప్రముఖ సాహిత్య, సంస్కృతీవేత్తలు, కళాకారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సేవకులు సభ్యులుగా "బ్రెహ్ట్ 80 వ జయంతి జాతీయ కమిటీ" ఏర్పాటు అయ్యింది. ఆంధ్ర ప్రదేశ్ నుంచి యీ క్రింది వారు యీ కమిటీలోకి తీసుకొనబడ్డారు : సి. నారాయణ రెడ్డి, తూమాటి దోణప్ప, సెట్టి ఈశ్వరరావు, రక్త కన్నీరు నాగభూషణం, కొంగర జగ్గయ్య, వై. విజయకుమార్, కాట్రగడ్డ గంగయ్య.

ఫిబ్రవరి 10 వ తేదీన బ్రెహ్ట్ జన్మదిన సందర్భంగా, సాహిత్య పత్రికలు "అభ్యుదయ", "వీచిక", యువజన – విద్యార్థి పత్రిక "యువజన", కమ్యూనిస్టు పార్టీ దిన పత్రిక 'విశాలాంధ్ర' ప్రత్యేక సంచికలుగాని, ప్రత్యేక వ్యాసాలుగాని, ప్రచురించి తెలుగు పాఠకులకు బ్రెహ్ట్ జీవితాన్ని, రచనల సారాంశాన్ని స్థూలంగా పరిచయం చేసాయి. తరువాత సంచికలలో "కే గారి కథలు" "అభ్యుదయ", "విశాలాంధ్ర" కొన్నిటికి, పద్యాలు కొన్నిటికి పత్రికలు తర్జుమాలు ప్రకటించేయి. 1930 లో రచించబడిన "ఎక్స్పెషన్ ఎండ్ ది రూల్" అనే ప్రబోధాత్మక నాటకాన్ని పరిచయం చేస్తూ సుదీర్ఘ